# కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ

### పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో బండి రమేశ్







**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:** కేపిహెచ్బి వసంత నగర్ డివిజన్ లోని సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, భగత్సింగ్ నగర్, కాలనీలలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాలనీవాసులు కాలనీ అసోసియేషన్స్ సభ్యులు కాలనీల లో పర్యటించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. తదుపరి సర్దార్ పటేల్ నగర్ కాలనీలో వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని కొనియాడారు. హైడ్రా పేదలను నడ్డి విరిచేది కాదని ప్రభుత్వ స్థలాలను చెరువులను, నాలాలను, కబ్జా చేసే కబ్జా రాయుళ్ళపై కొరడా నిలిపిస్తుందని కొనియడారు. అదేవిధంగా ఈ పాదయాత్రను ఏర్పాటు చేసి సర్దార్ పటేల్ నగర్ లో వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటుచేసిన మందలపు సాయిబాబు చౌదరిని కొనియాడారు. సాయిబాబు చౌదరి అనునిత్యం ప్రజలలో ఉండే మనిషి అని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎలక్షన్లలో విజయ దుందవి మోవిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యం శ్రీరంగం, షేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ,కొప్పిశెట్టి దినేష్, దేశాల్, గంధం రాజు, గాదే శివ చౌదరి, మైఖేల్, పొడుగు అప్పారావు, చావా శ్రీనివాసరావు, సిరిపురం మధు, కిలారి బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూళ్లలో 6వ తరగతి ప్రవేశానికి

### దరఖాస్తుల ఆహ్వానం




**సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :** ఏపీ మోడల్ స్కూల్లో 2026-27 విద్యా విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్టు గూడూరు మండలం జులకల్ మోడల్ స్కూళ్లలో ప్రిన్సిపల్ దిల్షాద్ గారు తెలిపారు ఈనెల మార్చి 31 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఓసి బిసి ఈబీసీలు రూ.200 ఎస్సీ ఎస్టీ శారీరక వికలాంగులు రూ.125 రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 12న మోడల్ స్కూళ్లలో ప్రవేశ పరీక్ష జరుగుతుందని పరీక్ష ల్లో సాధించిన మార్కులు రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయిస్తామని వారు తెలిపారు ఆసక్తిగల విద్యార్థులు గడువు లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు పూర్తి వివరాలకు మోడల్ స్కూళ్లలో సంప్రదించాలని కోరారు.

# వేసవిలోనూ నిరంతరాయ విద్యుత్

### బాలానగర్‌లో టీజీఎస్‌పీడీసీఎల్ ముందస్తు చర్యలు



**సూర్య ఉదయం ప్రతినిధి కూకట్ పల్లి :** భానుడి భగభగలు మొదలవ్వకముందే నగరంలో విద్యుత్ కష్టాలు తీర్చేందుకు టీజీస్పడీసీల్ నడుం బిగించింది. వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించింది. బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టేందుకు ఐడీపీఎల్ ఏఈ (ఆపరేషన్స్) మహ్మద్ అక్బర్ నేతృత్వంలోని బృందం ఇటీవల విస్తృత గ్రౌండ్ సర్వే నిర్వహించింది. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సాంకేతిక మార్పులు చేపట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు సాగాయి. వేసవిలో ఏసీలు, కూలర్ల వినియోగం పెరగడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి ఫ్యూజులు పోవడం, వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. వీటిని నివారించడానికి విద్యుత్ శాఖ 'లోడ్ బైఫురకేషన్' (ﺍాషﺧుం ఎఱటబతీఫ్ఱశీఱ) వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఒకే ఫీడర్‌పై ఉన్న అదనపు భారాన్ని తగ్గించడం, పాత వైరింగ్ స్థానంలో అత్యాధునిక 'బంచ్ కేబుల్స్' ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ అక్బర్ మాట్లాడుతూ, "వేసవిలో వచ్చే ఈదురు గాలులు, అధిక వేడి వల్ల షార్ట్ సర్క్యూట్లు జరగకుండా ఈ కొత్త కేబులింగ్ వ్యవస్థ రక్షణగా ఉంటుంది. ప్రతి ఇంటికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును అందించడమే మా ప్రాధాన్యత," అని అక్బర్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఆధునీకరణ పనుల పట్ల స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వోల్టేజ్ హెచ్చుతగ్గులు తగ్గి, విలువైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు పాడవకుండా ఉంటాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# రాయలసీమ శశ్యామలం చేసిన అపర భగీరథుడు

### ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమన్ని విజయవంతం చేద్దాం

### వై. నాగేశ్వరరావు యాదవ్ డిసిఎంఎస్ చైర్మన్



**సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :** ఈరోజు డోన్ ప్యాపిలి మండలం కొత్తబురుజు గ్రామంలో మార్చి 09 వ తేదీన రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు జిల్లా నుండి ప్రతి ఒక్క టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సభా ప్రాంగణము కార్యక్రమ ఏర్పాట్లను డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజకుమారి జిల్లా ఎస్పీ సీఎంఓ పెందుర్తి వెంకటేశ్వర్లు వలసల రామకృష్ణుడు వెంకటం పల్లి శ్రీనివాసులు మొదలైన టిడిపి నాయకులతో మరియు కార్యకర్తలతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న వై.నాగేశ్వరరావు యాదవ్.

# ప్రజాసేవలో ముందున్నవారికే ఎన్నికల్లో టికెట్








**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:** ప్రజాసేవలో ముందున్నవారికి ప్రజాభిమానం చూరగొన్న వారికే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో టికెట్ కేటాయించడం జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ఆయన శనివారం వసంత నగర్ డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. స్థానిక ప్రజలు తమతో ప్రస్తావించిన సమస్యలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. పార్టీ నాయకుడు సాయిబాబా చౌదరి ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఇందుకోసం రూ కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు హైడ్రా ఏర్పాటు కొందరికి కంటగింపుగా మారిందని కానీ హైడ్రా వల్ల రూ కోట్ల రూపాయల విలువైన నీటి వనరులు పార్కులు కుంటలు చెరువులు రక్షింపబడ్డాయన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాజీ ముఖ్య మంత్రులు ఎన్టీ రామారావు, రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారన్నారు. సోమవారం కూకట్పల్లిలోని నల్లచెరువును సీఎం చేతులు మీదుగా ప్రారంభిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# టీకా కార్యక్రమం పరిశీలన







**సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :** అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(రోజా మరియు సచివాలయాలు 47 మరియు 124 యందు శనివారం జరిగే జాతీయ టీకాల కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి( డా. ఉమా పరిశీలించారు. అన్ని రకాల టీకాలను 100% లక్ష్యాలు సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధాం చేయాలన్నారు. త్వరలో వేసే హెచ్ పి.వి.వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. హెచ్ పి.వి.వ్యాక్సిన్ స్టా క్ ను పరిశీలించారు. 14 సంవత్సరాల వయస్సు ఉన్న ఆడపిల్లల లైన్ లిస్ట్ సిద్ధంగా వుంచుకోవాలన్నారు.

# రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

### అంతర్జాతీయ మహిళ దినోత్సవం తిరస్కరించుకొని పోటీలు నిర్వహించారు





**సూర్య ఉదయం ప్రతినిధి:** కోసిగి మండలం పరిధిలోని చింతకుంట్ల గ్రామం నందు రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఏఏఆర్ డిఐపి స్వచ్ఛం వసరార్థ సంస్థ తరుపున మహిళలందరికీ అన్ని రంగాలలో రావాలని గ్రామంలో ఓ చెట్టు" మరియు వాట వేరు, కామ్మలు ఉదాహరణలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని రిలయన్స్ ఫౌండేషన్ హసీనా తెలిపారు,అంతేకాకుండా మహిళాశక్తి గొప్ప తనం, మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాల్సిన ఆవస్యకత గురించి ఆయా కార్యక్రమాల్లో వక్తలు ప్రసంగించారు. మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది,గ్రామంలో మహిళలు పాల్గొన్నారు.

# నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

### జర్నలిస్ట్ లు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### గిలిగిత్త విజయకుమార్,ఉమ్మల రాజశేఖర్, యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు



**సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :** కర్నూలు నగరం,కల్లూరు,ఆదిత్య పాఠశాలలో ఆదివారం ఉదయం,9-00గంటల నుండి మ ధ్యాహ్నం,2-00 వరకు అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా ప్రజా సేవే లక్ష్యం ప్రజా ఆరో గ్యం మా నినాదంతో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరమ్ (యుజెఎఫ్) జిల్లా కమిటీ,తెలకపల్లి నరసిం హయ్య గ్రంధాలయం-ముజఫర్ నగర్,ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కల్లూరు,జర్నలి స్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్)ఆధ్వ ర్యంలో కర్నూలు జిల్లా గ్రంధాలయం మాజీ చైర్మ న్ కె.జి.గంగాధర్ రెడ్డి,ఆదిత్య పాఠశాల డైరెక్టర్ వాసుదేవయ్యల సంయుక్త సహాకారంతో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు యునైటెడ్ జర్న లిస్ట్ ఫోరమ్ (యుజెఎఫ్) జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గిలిగిత్త విజయ్ కుమార్,ఉమ్మ ల రాజశేఖర్ లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు.శిబిరంలో మెడికవర్,శాంతిరామ్,శ్రీ వెం కట సాయి డెంటల్ క్లినిక్ ఆస్పత్రులకు చెందిన వైద్యులు,సిబ్బందితో కలిసి బిపి,షుగర్,ఈసిజి, కంటి,దంత సమస్యలపై పరీక్షలు నిర్వహిస్తున్న ట్లు చెప్పారు.కావున కర్నూలు-కల్లూరు జర్నలిస్ట్ లు,వారి కుటుంబ సభ్యులు,ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# వెంకటరత్నం మరణం బాధాకారం



**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:** కె పి హెచ్ బి డివిజన్, గోపాల్ నగర్‌కు చెందిన వెంకటరత్నం పార్థివ దేహానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నివాళులు అర్పించారు. ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కో కోఆర్డినేటర్ సతీష్ అరోరా వెంకటరత్నం పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వెంకటరత్నం మరణం బాధాకరమని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కామారెడ్డిలో ఐదుగురు చిన్నారులు అదృశ్యం



**సూర్య ఉదయం ప్రతినిధి :**.కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐదుగురు చిన్నారులు అదృశ్యమయ్యారు. గోసంగి కాలనీకి చెందిన సింహాద్రి (10), విజయ్ (09) అనే ఇద్దరు చిన్నారులు శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. , ఆర్బీనగర్ కాలనీకి చెందిన సీపాత్ (08), ఆయాత్ (07), మరియం (05) అనే ముగ్గురు అక్కాచెల్లెళ్లు శనివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అదృశ్యమైన చిన్నారుల తల్లిదండ్రులు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి బాధిత కుటుంబాల వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు.

